

**ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా** 2లో

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



**ప్రభుత్వాలు మారినా పనులు ఆగొద్దు** 2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 27-02-2025 | సంపుటి : 15 | సంచిక : 218 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి







# పరమేశ్వర పాహిమాం!

- తెలంగాణలో మార్మోగిన శివనామస్మరణ
- రాష్ట్ర వ్యాప్తంగా వైభవంగా శివరాత్రి మహోత్సవాలు
- భక్తులతో కిటకిటలాడిన ప్రముఖ శివాలయాలు
- జాగరణకు సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు
- హైదరాబాద్‌లో లింగార్చనలో కేంద్రమంత్రి కిషన్‌జీ
- వేములవాడ రాజన్న సన్నిధిలో కేంద్ర సహాయ మంత్రి బండి
- పొట్లంపల్లిలో మంత్రి పొన్నం పాలాభిషేకం

**వేములవాడ- నీలగిరివార్త :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటు న్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తు న్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దీవేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇవో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దీవేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పూజలు నిర్వహించారు.

**పొట్లపల్లి శివాలయంలో మంత్రి పొన్నం పూజలు**

సిద్దిపేట : మహాశివరాత్రి సందర్భంగా జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లిలో మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీ స్వయంభూ రాజేశ్వర



స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి.. ప్రత్యేక పూజలు చేశారు. తెలుగు ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని శివపార్వతులను కోరుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరత్వరగా క్యూ లైన్‌లలో దర్శనానికి పంపించాలని అధికారులకు సూచించారు. మంత్రి పొన్నం ఆలయంలోని భక్తులతో ముచ్చటించి..

మిగతా 2వ పేజీలో...

# ఆరేండ్లు చాలు!

- నేరపూరిత నేతలపై జీవితకాల నిషేధంపై కేంద్రం స్పందన
- సుప్రీంకోర్టులో కేసుపై స్పందించిన భారత ప్రభుత్వం
- అది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయం
- కేవలం ఆరేళ్ల నిషేధం సరిపోతందని కోర్టుకు నివేదిక

న్యూఢిల్లీ- నీలగిరివార్త : వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని



పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని

మిగతా 2వ పేజీలో...


# కదిలిస్తే కన్నీరే?

- బావ రాకపోతే అక్కా పిల్లలకు తోడెవరు?
- దోమలపెంటకు టన్నెల్లో చిక్కుకున్న కార్మికుల కుటుంబాలు
- మూడు నెలల జీతం ఇవ్వగానే ఇంటికి వస్తానని చెప్పాడు
- వచ్చిన పనిచేస్తూ ఊర్లో ఉండమని తమ్ముడికి ఎన్నోసార్లు చెప్పాం
- టన్నెల్ లేటెస్ట్ విజువల్స్ చూసి అధికారుల్లో సైతం వణుకు
- ఆచూకీ కోసం రంగంలోకి ఆపరేషన్ మార్కోస్

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు సహా-యక చర్యలు కొనసాగుతున్నాయి. మరోపక్క టన్నెల్లో చిక్కుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు దోమలపెంట శిబిరానికి చేరుకుంటున్నారు. ఝార్ఖండ్‌లోని కాంబియా కుంబటోలి అనే గ్రామానికి చెందిన సంతోష్ సాహు, సందీప్ సాహు, జగ్తాఎక్కేస్ అనూజ్ సాహు టన్నెల్ లో చిక్కుకోగా వారికి కుటుంబ సభ్యులను ఝార్ఖండ్ ప్రభుత్వం దోమలపెంటకు తీసుకువచ్చింది. నిరుపేద కుటుంబాలకు చెందిన వీరంతా తమ బాధను దిగమింగుకుని ఒకరికొకరు ధైర్యం చెప్పకుంటూ తమ వారికోసం ఎదురుచూస్తున్నారు. భార్యా బిడ్డలను పోషించుకునేందుకు మా బావ సంతోష్ సాహు ఇక్కడికి వచ్చాడు. సొరంగం పనులు

మిగతా 2వ పేజీలో...



## రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి

- టన్నెల్‌లో చిక్కుక్కున్న వారిని వెలికితీసే ప్రయత్నాలు
- నిపుణులు అదేపనిలో ఉన్నారన్న మంత్రి ఉత్తమ్

2లో



## రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీకి వెళ్లినా తెలంగాణకు ఒరిగేదేమీ లేదు : కేటీఆర్

సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీ టూర్‌కు వెళ్లిన తెలంగాణకు ఒరిగేదేమీ లేదని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. 36 సార్లు ఢిల్లీకి పోయినా మూడు రూపాయలు తెచ్చింది లేదని విమర్శించారు.

2లో



## బీఆర్ఎస్‌లోనే ఉన్నా!

- గద్వాల ఎమ్మెల్యే క్లారిటీ
- పార్టీ మార్పు ప్రచారానికి తెర

2లో

# నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు
- బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ సామగ్రి పంపిణీ
- నేడు విద్యాసంస్థలు, ఆఫీసులకు సెలవు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్త-య్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగతనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై




విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు త్రిపాఠి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్

మిగతా 2వ పేజీలో...

# వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే వారి కోసం సర్వే

**ఉపాధి అవకాశాలు పెంచేలా వివరాల సేకరణ**

**అమరావతి- నీలగిరివార్త :**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ప్రతి రంగంలోనూ కొత్తఆలోచలనతో ముందుకెళ్తోంది. 'స్వర్ణాంధ్ర విజన్- 2047, బ్రాండ్ ఏపీ' లక్ష్యంగా దూసుకెళ్తోంది. పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు అందిస్తోంది. ప్రతి ఒక్కరికీ ఏదో ఓ మంచి చేయాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి అడుగులు వేస్తున్నారు. ఎన్నికల హామీ మేరకు అర్హులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు కల్పించేందుకు తాజాగా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఇంట్లో ఖాళీగా ఉండకుండా మహిళలకు పని కల్పించే




లక్ష్యంతో వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ మరింత విస్తరించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సంబంధించి తాజాగా సర్వే చేపట్టింది. ప్రతి ఇంట్లో 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉన్నవారి వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు సేకరిస్తున్నారు. టెక్నికల్ స్కిల్స్, విద్యార్హతలు సహా ప్రస్తుతం

మిగతా 2వ పేజీలో...

# ప్రధానికి ప్రాజెక్టుల చిట్టా!

- తెలంగాణ అభివృద్ధిపై పీఎం మోదీకి సీఎం రేవంత్ విన్నపాలు
- హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు అనుమతి ఇవ్వాలని వినతి
- ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కు నిధులు ఇవ్వాలంటూ నివేదిక
- రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయాలని విజ్ఞాపణ
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించాలని పీఎంకు మొర
- ప్రధానమంత్రి మోదీతో భేటీలో పలు అంశాలపై సీఎం చర్చ

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్‌ఆర్‌ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత సులభమవుతుం దని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి

మిగతా 2వ పేజీలో...



## మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి మోకాలడ్డు

- తనకు పేరొస్తుందనే అడ్డుపుల్లలు వేస్తున్నారు
- అనుమతులు తీసుకుని వస్తే గండపెండేరం తొడుగుతా
- కాళేశ్వరంతో లింక్ ఉన్న ముగ్గురు అనుమానాస్పద మృతి
- కెటీఆర్ వీటిపై ఎందుకు స్పందించడం లేదు
- ఎస్ఎల్‌బిసి సొరంగం వద్ద
- సహాయక చర్యలు ముమ్మరం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

2లో

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త





## శివ నామస్మరణతో మార్మోగిన దేవాలయాలు

**ఎటు చూసినా భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు...**





**కూకట్ పల్లి ఫిబ్రవరి 26**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ జంట నగరాలలో దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. సూరారంలోని ఉమామహేశ్వర దేవాలయంలో మహా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌతమ్ నగర్ లోని శివాలయంలో ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి పెద్ద ఎత్తున భక్తులు క్యూ లైన్ లో నిల్చొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. అర్ధరాత్రి నుండి కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మంగళవారం రాత్రి స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది. అర్ధరాత్రి వరకు జరిగిన ఈ వేడుకలలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. తెల్లవారుజామునుండే దర్శనాలకు శివ భక్తులు క్యూ లైన్ కట్టారు. ఓం నమశ్శివాయ అంటూ ఉపవాస దీక్షలు చేపట్టారు. మహాశివరాత్రి శివ క్షేత్రాలలో శివలింగాలకు ప్రత్యేక పూజలు చేస్తారు లింగాలు తయారయ్యే పదార్థం ఆరాధనను బట్టి వివిధ ఫలితాలు ఉంటాయని ప్రముఖ పండితులు సామవేదం షణ్ముఖ శర్మ తెలిపారు. మరకత లింగాన్ని ఆరాధిస్తే పుష్టి రజత లింగారాధన రాజ్యాన్ని కలిగిస్తుందని స్వర్ణ లింగాన్ని ఆరాధిస్తే ఉత్తమ స్థితి కలుగుతుందన్నారు. అలాగే ఇతర లింగాలకు అభిషేకం చేస్తే వచ్చే ఫలితాలలు చాలా అద్భుతంగా ఉంటాయని ఆయన అన్నారు. శివరాత్రి సందర్భంగా అభిషేక ప్రియుడైన శివయ్యను పూజించడం మంత్రాలను పఠించడం వల్ల అంతా మంచే జరుగుతుందని రుద్ర మంత్రాన్ని జపిస్తే నెగిటివ్ ఎనర్జీతో పాటు భయాలు తొలగుతాయని ఆయన అన్నారు. ఓం నమశ్శివాయ అనే మంత్రంలో ఐదు పదాలు ఉంటాయని నా అంటే నబం ఆకాశం మ అంటే మరుథ్ గాలి అని శి అంటే శికి అగ్ని అని వా అంటే నీరు అని య అంటే యజ్ఞం భూమి అని ఆయన ఉద్ఘాటించారు. హైదరాబాద్ లో ప్రసిద్ధ శివాలయాలు 11 శతాబ్దంలో పశ్చిమ చాణిక్యరాజు ఆరవ విక్రమాదిత్యుడు శంకర్ పల్లిలో మరకత లింగాన్ని ప్రతిష్టించారని శాసనం చెబుతుంది. జ్యోతిర్లింగాలలో ఒకటైన వైద్యనాథుడుని నీలి ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటుందని క్రేతా యుగంలో 101 లింగాలను కాశి నుంచి ఆంజనేయుడు తీసుకురాగా రాముడు కీసరలోని ఒక లింగాన్ని ప్రతిష్టించాడని షాద్ నగర్లోని సమీపంలో రాయకల్ లో శ్రీరాముడు లింగాన్ని ప్రతిష్టించాడని ఆయన అన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు 12 అని సోమనాథ్ గుజరాత్ లో మల్లికార్జున శ్రీశైలంలో మహాకాల మధ్యప్రదేశ్లో ఓంకారేశ్వర మధ్యప్రదేశ్ లో వైద్యనాథ్ ఝార[illegible]ండ్ లో భీమ శంకర మహారాష్ట్రలో రామేశ్వరం తమిళనాడులో నాగేశ్వర గుజరాత్ లో విశ్వేశ్వర ఉత్తరప్రదేశ్ లో త్రయంబకేశ్వర్ మహారాష్ట్రలో కేదార్ నాథ్ ఉత్తరాఖండ్ లో గృశ్నేశ్వరం మహారాష్ట్రలో కొలువు తీరాయని ఆయన అన్నారు. శివుడు విశ్వ నృత్యకారుడని ఆయనకు కోపం వచ్చినా సంతోషం వచ్చిన తాండవం చేస్తారని దక్షిణ యాగంలో సతి తన ప్రాణాలను త్యాగం చేసినప్పుడు శివుడు తన దుఃఖాన్ని కోపాన్ని వ్యక్తపరచడానికి తొలిసారి శివతాండవం చేశారని పురాణాలు చెబుతున్నాయని ఆయన అన్నారు. ఋషి ఆరాధనకు ప్రసన్నుడై అతడి కోరిక తీర్చడానికి తిలైవనంలో బ్రహ్మ ముహూర్తాన శివుడు ఆనంద తాండవం చేశారన్నారు. రౌద్ర రూపంలో దుర్గాదేవితో చేసిన శివతాండవ మే ఊర్ధ్వ తాండవం అని ఆయన చెప్పుకొచ్చారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ పలు సూచనలు



**కూకట్ పల్లి ఫిబ్రవరి 26 నీలగిరి వార్త**

రాష్ట్రం దగ్గర పెండింగ్ అంశాలపై ప్రధాని మోదీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలు సూచనలు చేశారు. 2017 నుంచి 2022 వరకు పెండింగ్ అంశాలపై దృష్టిపెట్టాలని సీఎం రేవంత్కి ప్రధాని మోదీ సూచన ప్రధాని ఆవాస్ యోజన గ్రామీణపథకం అమలు చేయాలి. అని 2025 మార్చి 31 నాటికి అర్హులను గుర్తించాలి అని కోరిన మోదీ శంషాబాద్ %జూ×% నిర్మాణానికి రూ. 150కోట్లు ఇవ్వాలి అన్నారు. మావోయిస్టు ప్రాంతాల్లో రోడ్లకు అనుమతులివ్వాలి అని బీబీనగర్ %హా×మీ%కి రూ. 1365.95 కోట్లు చెల్లించాలి అన్నారు. రెండు రైల్వే ప్రాజెక్టులకు అటవీ అనుమతులివ్వాలి అని పెండింగ్లో మూడు నీటి పారుదల ప్రాజెక్టులు-ఉన్నాయని ప్రాజెక్టుల అంచనాలను సవరించి పంపాలని మోదీ సూచన పెండింగ్ ప్రాజెక్టులపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రధాని మోడీకి వివరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

## గ్రామీణ రహదారి పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 26 నీలగిరి వార్త**

గ్రామీణ రహదారి పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. హాజరైన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, డైరెక్టర్ సృజన, కనక రత్నం ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కొన్ని చోట్ల సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించడం లేదన్న వార్త కథనాలను ప్రస్తావించిన మంత్రి సీతక్క నాసిరకం పనుల పట్ల మంత్రి సీతక్క అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం పనులు జరిగిన చోట బిల్లులు ఎలా చెల్లించారని అధికారులకు ప్రశ్నలు వేశారు. క్వాలిటీ సర్టిఫికెట్లు ఎలా మంజూరు చేశారని ఆగ్రహం క్వాలిటీ కంట్రోల్ టీములను తక్షణం ఆయా ప్రాంతాలకు పంపాలని ఆదేశాలు జారీ చేశారు. సీతక్క ఆదేశాలతో రంగంలోకి క్వాలిటీ కంట్రోల్ టీంలు పలు జిల్లాల్లో పర్యటిస్తున్న క్వాలిటీ కంట్రోల్ టీంలు. గ్రామీణ రహదారుల నిర్మాణంలో నాణ్యత పై రాజీ పడేది లేదు అని నాణ్యత లోపాలపై నివేదికలు తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం అని సీతక్క అన్నారు. కాంట్రాక్టర్లు, ఏ స్థాయిలో ఉన్న వదిలే ప్రసక్తి లేదు అని నాసికం పనులు చేసిన చోట సస్పెన్షన్లు తప్పవు అని సీతక్క అధికారులను హెచ్చరించారు. సీతక్క ఆదేశాలతో అధికారుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**6 రూట్స్ ద్వారా 13 పోలింగ్ కేంద్రాలకు చేరనున్న పోలింగ్ సామాగ్రి.**

**వాహనాల్లో పోలింగ్ సామగ్రి తో పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది.**

**అన్ని కేంద్రాల్లో పటిష్ఠ భద్రత.**

**ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్.**

**పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి.**

**ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.**

**పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరు పరిశీలన.**

**ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి**






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు. వరంగల్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించడానికి పంపిణీ కేంద్రానికి వచ్చిన పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ప్రకారం ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణల్లో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకు న్నామని అన్నారు. జిల్లాలో ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2352 మంది ఉన్నారని వివరించారు. 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో పీ.ఓ, ఓపీఓలను నియమించామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్. సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, సెక్టోరల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగల్లులో హర హర మహాదేవ శివ నామంతో మారుమవుతున్న శైవ క్షేత్రాలు

**దర్శనం కోసం దేవాలయాల ప్రాంగణాల్లో బారులు తీరిన భక్తులు**

**జాగరణ సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన అధికారులు.**







**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం మహాశివరాత్రి పరవశించిన సందర్భంగా ఉదయము తెల్లవారుజామునుండే శివాలయాల్లో అభిషేకాల కోసం ఆలయాల్లో బారులు తీరిన భక్తులతో కోలాహలంగా దేవాలయ ప్రాంగణంలో సందడి సందడి నెలకొంది. రుద్రాభిషేకాలు మహా రుద్ర హెూమాలతో శివపార్వతుల కళ్యాణ మహెూత్సవ వేడుకలతో దేవాలయాలు పూలతో లైట్లతో అలంకరణ లో చేశారు. నగరంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రాలైన వేయి స్తంభాల దేవాలయం, సిద్దేశ్వరాలయం, మెట్టుగుట్ట రామలింగేశ్వర ఆలయం, కాశిబుగ్గలోని కాశి విశ్వేశ ఆలయం, పిన్నవారి వీధిలోని దుర్గేశ్వరాలయం, రామన్నపేట లోని రామలింగేశ్వర ఆలయం, మట్టెవాడ భోగేశ్వరాలయం కోటి లింగాల గుడి, స్టేషన్ రోడ్డు కాశి విశ్వేశ్వర ఆలయం, ఈ ప్రధాన దేవాలయంలో ఉదయం తెల్లవారుజాము నుండి పూజలు అభిషేకాలు రుద్రహెూమాలు కళ్యాణ శివపార్వతుల కళ్యాణ వేడుకలు బారులు తీరిన భక్తులతో దేవాలయాలు కితకితలు ఆడుతున్నాయి. ఆయా దేవాలయ పరిసరాల్లో అధికారులు పటిష్టమైన బందోబస్తు ట్రాఫిక్ జామ్ కాకుండా రోడ్ల మళ్లింపు చర్యలు చేపట్టారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్-2024 సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌లో జాతీయస్థాయిలో గ్రేటర్ వరంగల్ నగరానికి 4వ ర్యాంకు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



స్వచ్ఛ సర్వేక్షణ్-2024 (ప్రస్తుతం) సిటిజన్ ఫీడ్ బ్యాక్ విభాగం (పౌరుల స్పందన) జాతీయ స్థాయి లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రస్తుతం 4వ స్థానం దక్కి ముందంజలో ఉన్నాము. దేశవ్యాప్తంగా టాప్ 100 యు ఎల్ బి లు సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో సాధించిన స్కోరు ఆధారం గా కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ర్యాంకుల్లో గ్రేటర్ వరంగల్ కు 33,833 మంది నగర వాసులు బల్దియా అందిస్తున్న సేవల పై సానుకూలంగా స్పంధించి అభిప్రాయాలు తెలియజేసిన నేపథ్యంలో ఈ విభాగంలో 4వ ర్యాంకులో కొన సాగుతుంది. బల్దియా కంటే ముందు వరుసలో ఆంధ్ర ప్రదేశ్ నుండి విజయవాడ విశాఖ పట్నం తో పాటు మహారాష్ట్ర నుండి పింప్రి చించ్వాడ్ తొలి మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి. నగర ప్రజలు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే. సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో నగరానికి 4 వ స్థానం దక్కడం పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేస్తూ మార్చి మొదటి వారం వరకు ఫీడ్ బ్యాక్ ఇవ్వవచ్చునని ఇందులో పెద్ద సంఖ్యలో నగర వాసులు పాల్గొని ఈ విభాగం లో మొదటి స్థానం దక్కేలా అభిప్రాయాలు అందజేయాలని తద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్-2024 లో ఉత్తమ ర్యాంకు సాధనకు ఫీడ్ బ్యాక్ దోహదం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

## ప్రగడవరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ రవిచంద్ర దంపతులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



మహా శివరాత్రి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మితో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రగడవరంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు బుధవారం మధ్యాహ్నం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం చేరుకుని శ్రీశ్రీశ్రీ విజయశంకర బాల కనకదుర్గాదేవి శివ పంచాయతన క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్రం మాత ఆధ్వర్యాన వేద పండితులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. ఎంపీ రవిచంద్ర - విజయలక్ష్మీ దంపతులు క్షేత్రంలో కొలువైన విజయశంకర బాల కనకదుర్గాదేవి కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు, అభిషేకం చేశారు, తలంబ్రాలు సమర్పించారు. పుణ్య దంపతులు రవిచంద్ర-విజయలక్ష్మీలను మాత సత్కరించి, వేద పండితులతో కలిసి ఆశీర్వచనాలు పలికారు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ క్షేత్రాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో సందర్శించారు.

## ఓరుగల్లులో హర హర మహాదేవ శివ నామంతో మారుమవుతున్న శైవ క్షేత్రాలు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం మహాశివరాత్రి పరవశించిన సందర్భంగా ఉదయము తెల్లవారుజామునుండే శివాలయాల్లో అభిషేకాల కోసం ఆలయాల్లో బారులు తీరిన భక్తులతో కోలాహలంగా దేవాలయ ప్రాంగణంలో సందడి సందడి నెలకొంది. రుద్రాభిషేకాలు మహా రుద్ర హెూమాలతో శివపార్వతుల కళ్యాణ మహెూత్సవ వేడుకలతో దేవాలయాలు పూలతో లైట్లతో అలంకరణ లో చేశారు. నగరంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రాలైన వేయి స్తంభాల దేవాలయం, సిద్దేశ్వరాలయం, మెట్టుగుట్ట రామలింగేశ్వర ఆలయం, కాశిబుగ్గలోని కాశి విశ్వేశ ఆలయం, పిన్నవారి వీధిలోని దుర్గేశ్వరాలయం, రామన్నపేట లోని రామలింగేశ్వర ఆలయం, మట్టెవాడ భోగేశ్వరాలయం కోటిలింగాల గుడి, స్టేషన్ రోడ్డు కాశి విశ్వేశ్వర ఆలయం, ఈ ప్రధాన దేవాలయంలో ఉదయం తెల్లవారుజాము నుండి పూజలు అభిషేకాలు రుద్రహెూమాలు కళ్యాణ శివపార్వతుల కళ్యాణ వేడుకలు బారులు తీరిన భక్తులతో దేవాలయాలు కితకితలు ఆడుతున్నాయి. ఆయా దేవాలయ పరిసరాల్లో అధికారులు పటిష్టమైన బందోబస్తు ట్రాఫిక్ జామ్ కాకుండా రోడ్ల మళ్లింపు చర్యలు చేపట్టారు.

## తాజ్ ను మించిన "సితార"

. రుచికరమైన టిఫిన్స్ మీల్స్ గుమగుమలాడే బిర్యాని
. మతిస్థితం లేని,భిక్షాటన వ్యక్తులకు చేయూత
. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది"సితార రమేష్"



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

వ్యాపారంగా అభివృద్ధి పదంగా నడుపుకోవడం కోసం చాలామంది సుందరీ కరణ అలంకరణ ఆకర్షించే విధంగా చెముకు చెముకు కలర్ ఫుల్ వెలుగులతో కస్టమర్లను ఆకర్షించుకోవడం కోసం వ్యాపారులు విభిన్నమైన రీతిలో తీర్చి దిద్దుకుంటారు కానీ ఎల్కతుర్తి మండల కేంద్రంలో తడకలతో నిర్మాణం చేసినటువంటి సితార హెూటల్ ఏసీ కంటే చల్లదనం రుచికరమైన భోజనం మీల్స్ గుమగుమలాడే బిర్యానీతో ఉదయం 7గంటల నుండి రాత్రి 10 గంటల వరకు బిజీగా కస్టమర్లతో రద్దీగా ఉండేటువంటి సితార హెూటల్ అన్ని హెూటల్స్ కంటే ధర తక్కువతో నాణ్యమైన సర్వీసును కస్టమర్లకు అందిస్తూ ప్రశంసలు పొందుతుంది అంతేకాకుండా ఉదయం నుండి మొదలుకొని రాత్రి వేల దాకా రోడ్డు వెంట మతిస్థిమితం లేని వ్యక్తులు భిక్షాటన చేసుకూనే వ్యక్తులు నోరు తెరిచి కొంత సహాయం చేయండి అని అడిగిన వెంటనే లేదు వెళ్ళిపో అనే సమాధానం చెప్పకుండా సహాయం చేస్తాడు హెూటల్ యజమాని సితార రమేష్ టిఫిన్స్ మిల్స్ బిర్యానీ తినడానికి వచ్చేటువంటి కొంత మంది కస్టమర్లు రోజువారీగా ఇలాంటి వ్యక్తులకు సహాయం చేస్తూ వెళుతుంటే ఏం మిగులుతుంది మీకు అని అడగగా అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది పదిమందికి సాయం చేస్తే ఆపద సమయంలో కష్ట కాలంలో వారికి చేసినటువంటి చేయూత ఏదో విధంగా ముక్కోటి దేవతలు ఆశీర్వాదం ఉంటూనే ఉంటుందని సమాధానం ఇస్తున్నాడు సితార రమేష్..

## సిద్ధి రామేశ్వర స్వామి శివాలయంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 26:

హవెలి ఘనపూర్ మండలం ముత్తాయి కోట గ్రామంలోని సిద్ధి రామేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్సీశేరి సుభాష్ రెడ్డి దంపతులు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా సిద్ధిరామేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హవేలీ ఘనపూర్ మండలం ముత్తాయికోట సిద్ధి రామేశ్వర స్వామి శివాలయం ఎంతో ప్రాశస్తం పొందిందని ఆయన అన్నారు.అలాగే ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు శివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తారు.శివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చిన శేరి సుభాష్ రెడ్డి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు,ప్రధాన పూజారి పూర్ణకుంభంతో స్వాగతం పలికి రుద్రాభిషేకము నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు పాడి పంటలు,సుఖ సంతోషాలతో విరాజిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.వారి వెంట కుచన్ పల్లి,ముత్తాయి కోట,మద్దుల్వాయి పరిసర ప్రాంతాల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి





నీలగిరి వార్త పాలకీడు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాలకీడు మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో ఉదయం తెల్లవారుజామున పరమేశ్వరునికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం విశేషంగా హాజరైన భక్తులు జలాభిషేకాలతో పాటు పూజలు నిర్వహించినట్టు ఆలయ కమిటీ తెలిపింది. దంపతులచే అభిషేకాలతో పాటు శివ సహస్రనామ యజ్ఞం శ్రీమత్ భగవద్గీత పారాయణం నిర్వహించారు. రాత్రి శివపార్వతుల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా కన్నుల విందుగా నిర్వహించారు. దేవాలయానికి సహకరించిన దాతలకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం

నాంపల్లి నీలగిరి వార్త ఫిబ్రవరి26:



నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వం సిద్ధమైనట్లు నాంపల్లి ఆర్ ఐ దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నేడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 33 మంది ఓటర్లు ఉన్నట్లు పోలింగ్ ప్రిసైడింగ్ అధికారి గోగుల సైదులు తెలిపారు. ఓటర్లు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తమ ఓటును వినియోగించుకోవచ్చని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నాంపల్లి సీఐ అనంతుల నవీన్ కుమార్, ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు తెలిపారు.

## ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ఏడుపాయల దుర్గ భవాని మహాశివరాత్రి జాతర

**ముఖ్యఅతిథి వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా కలెక్టర్, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 26:

మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన మహా దేవాలయం ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా వనదుర్గ భవాని మాత జాతరకు రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు,ఆలయ ఈవో చంద్ర శేఖర్ ఘన స్వాగతం పలికా రు.మంజీరా నది పాయలలో ఏర్పాటుచేసిన శివుడు, లింగం,గోవుల భారీ సెట్టింగ్. వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు.భక్తుల సౌకర్యార్థం ఎర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సును మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలు ఆయురా రోగ్యాలతో,పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గభవాని మాత అమ్మవారికి మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. బుధవారం అమ్మవారి ఆలయంలో శివరాత్రి జాగారాలు, పూజలు. రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి లక్షలాదిగా తరలి వచ్చిన భక్తులు ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి అని తెలిపారు.భక్తులు మెచ్చే కోరిన కోరికలు తీర్చే దేవతగా పిలవబడే వనదుర్గ అమ్మవారి జాతరకు పలు రాష్ట్రాల వ్యాప్తంగా లక్షలాది మంది పిల్లాపాపలతో జాతరకు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోతాయని అని అన్నారు. బుధవారం వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, జాగారాలు ఉండేందుకు భక్తులు చేరుకున్నారని వివరించారు.వీరంతా వనదుర్గ గుడి ప్రదేశంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల కింద బస చేశారు.తాగునీరు, మరుగుదొడ్లు,బస్సులు, విద్యుత్ దీపాలతో అలంక రణ, భక్తులకు త్వరగా దర్శనం కల్గించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.ఈ క్రమంలో ఏడుపాయల్లో భక్తుల రద్దీ నెల కొంది అని చెప్పారు. జాతర సందర్భంగా వనదుర్గా భవాని మాత ప్రధాన ఆలయాన్ని,మండపాన్ని, ధ్వజస్తంభాన్ని రంగు రంగుల పువ్వులతో శోభాయమానంగా అలంకరించాలన్నారు. ఏడుపాయల మహా జాతర ప్రధానంగా మూడు రోజులు జరుగుతుంది.బుధవారం మహాశివరాత్రి,రెండో రోజు జాతర వేడుకల్లో ప్రధాన ఘట్టమైన ఎడ్ల బండ్లు, బోనాల ఊరేగింపు, మూడో రోజు ఆదివారం రథోత్సవం ఉంటాయన్నారు.ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను కలెక్టర్ నేతృత్వంలో సంబంధిత ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాగునీటి వసతి, టాయిలెట్లు, బస్సులు, హెల్త్ క్యాంపు,గజ ఈతగళ్ల ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్ర శేఖర్,గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,తోపాటు ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లలు దాటిన ఏడుపాయల జాతర, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

**పభుత్వం నుంచి అన్ని రకాల పూర్తి ఏర్పాట్లు, రాష్ట్ర జిల్లా ప్రజలు పాడిపంటలు సుభిక్షంగా ఉండాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 26:

మెదక్ జిల్లాలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల దుర్గభవాని మాతను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబం సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఇంతకు ముందు జిల్లా కలెక్టర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుం భంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలన్నారు.మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నాగసానిపల్లి శివారు ప్రాంతంలో ఉన్న ఏడుపాయల వనదుర్గమాత భవాని ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల జాతర మహాశివరాత్రి మొదలుకొని మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలు ఘనంగా జరుగు తాయని అన్నారు.ఈ జాతరకు ప్రతి అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌక ర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు ,విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటిక ప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు.భక్తులందరూ మూడు రోజుల పాటు జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు,ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. రాష్ట్ర,జిల్లా ప్రజలు పాడిపంటలు సుఖసంతో షాలతో సుభిక్షంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరును పరిశీలించిన కలెక్టర్

**మెదక్ - నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్, ఉపాధ్యాయ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి జిల్లా ఎన్నికల అధికారి %ఁ% జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 26:

మెదక్ జిల్లా పరిధిలో మెదక్– నిజామాబాద్–ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి %ఁ% జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ 27.02.2025 (గురువారం) ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జరగనున్న నేపథ్యంలో బుధవారం (26.02.2025) రోజున ఐ డి ఓ సి, మెదక్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ సిబ్బంది (పి ఓ ఎస్, ఏ పి ఓ ఎస్, ఓ పి ఓ ఎస్, మైక్రో అబ్జర్వర్స్) ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని అందుకొని,వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా తరలివెళ్లారు.ఈ ప్రక్రియని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందు కు కఠిన చర్యలు తీసుకున్నా మన్నారు.ఉపాధ్యాయ నియోజకవర్గ 21 పోలింగ్ కేంద్రాలు, గ్రాడ్యుయేట్ –22 పోలింగ్ కేంద్రాలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయన్నారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులను నిర్వర్తించాలన్నారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చి తంగా పాటించాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆయన, తాగునీటి వసతి,వైద్య శిబిరం, అల్పాహారం,భోజన వసతి, షామియానాలు వంటి అన్ని వసతులు సమర్థంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలు.

ఉపాధ్యాయ ఓటర్స్ –1347
గ్రాడ్యుయేట్ ఓటర్స్–12472
ఓటర్స్ తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

ఉపాధ్యాయ పట్టభద్రుల పోలింగ్ సిబ్బంది మొత్తం సిబ్బంది నియామకం 43 మంది పి ఓ ఎస్,43 మంది ఏ పీ ఓ ఎస్,86 మంది ఓ పి ఓ ఎస్,22 మంది మైక్రో అబ్జర్వర్లు రూట్ ప్లాన్ ప్రతి మూడు పోలింగ్ స్టేషన్స్ కు ఒక రూట్ చొప్పున 08 రూట్లు ఏర్పాటు చేశామన్నారు. సెక్టోరియల్ అధికారులు 08 మంది నియామకం సమగ్ర మౌలిక సదుపాయాల ఏర్పాటు తాగునీరు,విద్యుత్, ఫర్నిచర్, మూత్రశాలలు సీసీ కెమెరాలు %ఁ% వెబ్ కాస్టింగ్ అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు

పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక మార్గదర్శకాలు:పోలింగ్ సామగ్రి సరైన విధంగా అందిందా అనే విషయాన్ని చెక్‌లిస్ట్ ఆధారంగా ధృవీకరిం చాలి.బ్యాలెట్ పద్ధతి ప్రకారం పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఓటింగ్ కేంద్రాలకు బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బంది తరలింపునకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు.పోలింగ్ సామగ్రి తరలింపు సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా సంబంధిత అధికారులను వెంటనే సమాచారం అందిం చాలి.జిల్లాలో మొత్తం 22 గ్రాడ్యుయేట్స్,21 టీచర్స్ నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఓటింగ్ కొనసాగు తుందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తదుపరి నేరుగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ కరీంనగర్‌కు వెబ్ కాస్టింగ్ పోలింగ్ సిబ్బందితోపాటు బ్యాలెట్ బాక్సులతో చేరుకొని సంబంధిత అధికారులకు బ్యాలెట్ బాక్సులు అందజేయ గలరని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ నగేష్, అడిషనల్ ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు తూప్రాన్ జయచంద్రారెడ్డి,నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, డీఈఓ రాధా కిషన్,సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**174 మంది పోలీసులు 163 బి ఎన్ ఎస్ ఎస్ ఆక్ట్ 144 సెక్షన్ పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 26:

మెదక్ జిల్లాలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికలు జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభందించి జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది.దీనికి సంభందించి 174 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు.అని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.8 రూట్స్ లలో ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుంది అన్నారు. స్ట్రైకింగ్ ఫోర్స్,క్యూఆర్టి లు,డీస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసామన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారు. సి సి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందన్నారు.పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలనీ జిల్లా ఎస్పీ కోరారు.ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలి,క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలి. ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలి. ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దు,ప్రచారం ఎవరు చేయవద్దు,సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదని గ్రహించాలి అన్నారు.163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ (144సెక్షన్) అమలులో ఉన్నది, పోలింగ్ బూత్ వద్ద 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయి అన్నారు.

## ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



నీలగిరి వార్త, సూర్యాపేట:–

సూర్యాపేట జిల్లా కేంద్రంలో తహసీల్దారు కార్యాలయం వద్ద గల శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి వారి ఆలయం నందు మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారు జామున 4 గంటల నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో భక్తులు హరహర మహా దేవ శంభో శంకరా అంటూ నినాదాలు చేస్తూ స్వామి వారి పూజలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన విశ్వనాథ ఆలయం నందు శివరాత్రి రోజున పూజలో పాల్గొన్న వారికి మహాదేవుని ఆశీస్సులు లభిస్తా యని అన్నారు. స్వామి వారి ఉత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయసహకారాలు అందించాలని వారు తెలిపారు.

## శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

నీలగిరివార్త, కొండమల్లేపల్లి:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండమల్లేపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు కొండమల్లేపల్లి చౌరస్తాలో గల శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయంలో బుధవారం శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి, పురోహితుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. తెల్లవారు జామున పురోహితులు దేవత మూర్తుల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు భారీ ఎత్తున పాల్గొని శివ నామస్మరణంతో కొండమల్లేపల్లి పట్టణం మారుమోగేలా అంగరంగ వైభవంగా ఘనంగా పూజలు నిర్వహించారు .ముఖ్యంగా శివుడికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నాయని మాధవరెడ్డి మాట్లాడుతూ హిందువులు కుటుంబ సమేతంగా వచ్చి ఆలయాలలో పూజలు నిర్వహించడం వలన మానసిక ప్రశాంతతతో పాటు ఐక్యత, మంచి నడవడిక ఏర్పడుతుందన్నారు. మన భావితరాల పిల్లలకు భారతీయ సంస్కృతిని అందజేసిన వారం అవుతామన్నారు. భారతదేశం మన హిందూ మతంలో గొప్ప సంప్రదాయాన్ని అందించిందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్ష, జాగరణ ,భజన కార్యక్రమాలుంటాయన్నారు. అంత శివుడి ఆశీర్వాదం అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన నర్సారెడ్డి భూపతి రెడ్డి



కూకట్ పల్లి ఫిబ్రవరి 26 నీలగిరి వార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట వాస్తవ్యులు నవీన్ కుమార్ కి సిఎం రిలీఫ్ ఫండ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందచేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి
ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచి మహేష్ ముదిరాజ్, దుండిగల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అర్కల విజయ్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాన్ని సందర్శించిన మల్కాజిగిరి కోర్టు న్యాయమూర్తి





మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు న్యాయమూర్తి శ్రీ వియ్యాపు వరుణ్ తేజు పరమశివుడు దర్శనార్థం నేరడమేట్ ప్రధాన రోడ్డులో ఉన్నటువంటి శ్రీ అన్నపూర్ణ సాహిత కాశి విశ్వనాథ దేవస్థానాన్ని దేవుడి దర్శనార్థం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సాధర స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భగుడిలోకి ఆహ్వానించి దేవుడి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు న్యాయమూర్తి అందజేశారు. తర్వాత ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ నిర్వాహకులు న్యాయమూర్తిని ఘనంగా సన్మానించారు. మీరు మా ఆల యాన్ని సందర్శించడం చాలా సంతోషకరమైన విషయం అనీ తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమం

## వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నేడు మహాశివరాత్రి సందర్భంగా వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారి దర్శనంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు పట్టణ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, వికారాబాద్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి, పిఎసిఎస్ .వైస్ చైర్మన్ పాండు, పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, వికారాబాద్ మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, వికారాబాద్ మండల అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డి, కోట్ పల్లి మండల అధ్యక్షులు సుందరి అనిల్, వికారాబాద్ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, వికారాబాద్ మండల బీసీ సెల్ విభాగం అధ్యక్షులు మల్లేష్ యాదవ్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు గిరీష్ కొఠారి, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, మండల సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు హన్మంత్ రెడ్డి, పెద్ది అంజయ్య, బి టి ఎస్ .నర్సింహా, వెంకటాపూర్ తండా శీను తదితరులు పాల్గొన్నారు.

# ఆ పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కొండాపూర్ డివిజన్ ప్రశాంత్ నగర్ లోని శివాలయం లో నిర్వహించిన అభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మరియు శేరి లింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు, అందరూ ఆ పరమేశ్వరుని ఆశీస్సులు పొంది ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రటరీ రాధాకృష్ణ యాదవ్, ఆలయ కమిటీ జనరల్ సెక్రటరీ ఊట్ల దశరథ్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# హుడా కాలనీలో శివాలయంలో ప్రత్యేక పూజలు

## శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవ రెడ్డి



శేరిలింగంపల్లి నీలగిరివార్త

నమస్తే శేరిలింగంపల్లి కార్యక్రమంలో భాగంగా 4 వ రోజు చందానగర్ హుడా కాలనీ లోని శివాలయంలో నేడు మహా శివరాత్రి సందర్భంగా ఆ మహాదేవుని అభిషేకానికి ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి అనే నినాదం తో చందానగర్ హూడ కాలనీ శివాలయంకి విచ్చేసిన భక్తులకు తెల్లవారుఝాము నుండి మట్టి కుండల్లో స్వచ్ఛమైన ఆవుపాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. మాధవ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరం కంకణబద్ధులు కావాలని అన్నారు. ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం ద్వారానే మనిషి మనుగడ సరైన మార్గంలో ముందుకు సాగుతుందని పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మన జీవన విధానంలో మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉందని, దీన్ని ఒకటి రెండు రోజులకు పరిమితం చేయకుండా జీవన విధానంలో భాగం చేసుకోవాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రభుత్వాల బాధ్యత ఎంత ఉందో, ప్రతి మనిషి బాధ్యత కూడా అంతే ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉలిసి శ్రీనివాస రావు, హఫీజ్పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ కుమార్, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు హరి నాయక్, సరోజ్ ప్రదీప్, గణేష్, రవికాంత్, భాను ప్రసాద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకంను యువత సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

భారత ప్రభుత్వం, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము రెండవ దశ ప్రారంభమైందని, ఈ రెండవ దశ దరఖాస్తు ప్రక్రియ మార్చి 11 వరకు కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పథకంలోని ముఖ్యాంశాలు ఈ ఇంటర్న్ షిప్‌కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి భత్యం 5000 రూపాయలు మరియు ఒకేసారి 6000 మంజూరు చేయబడతాయని , 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇంటర్న్ షిప్ ద్వారా వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందగలుగుతారని, ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకుంటారని అన్నారు. ఇప్పటికే దాదాపు 3 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించబడ్డాయని అన్నారు. ఇంటర్న్ షిప్ పథకానికి 21 నుండి 24 సం వత్సరాల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలని , కుటుం బంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమా, డిగ్రీ పూర్తయి ఉండాలని ఆయన తెలిపారు. గత సంవత్సర కుటుంబ ఆదాయం 8 లక్షలలోపు కలిగి ఉండాలని అన్నారు. పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తమ ఆసక్తులు ఆధారంగా వివిధ రంగాలలో అవకాశాలను గరిష్టంగా 5 ఇంటర్న్షిప్లను ఎంచు కోవాలన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మీ దరఖా స్తులను సమర్పించవలసిందిగా కలెక్టర్ సూచించారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మరియు వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. అందరం కలిసి, ప్రచారం చేద్దాం మరియు మన యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సహాయం చేద్దాం అని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

## తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్





నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

స్పీకర్‌తో పాటుగా పూజలో పాల్గొన్న నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు.
అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను సభాపతి ప్రసాద్ కుమార్‌కు అందించిన ఆలయ పూజారులు.

ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ పవిత్రమైన మహాశివరాత్రి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు. ఆ పరమేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని భగవంతున్ని ప్రార్థించాను.రాష్ట్ర ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, హామీలను అమలు చేసే శక్తి సామర్థ్యాలను వారికి అందించాలని దేవుడిని కోరుకున్నాను.సకాలంలో మంచిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని కోరుకున్నాను. కార్యక్రమంలో. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగులపల్లి రమేష్. రెడ్యా నాయక్. లక్ష్మణ్, రాజశేఖర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ను కలిసిన తాడి బోయిన రామస్వామి యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

భధవారం సాయంత్రం లింగంపల్లి రైల్వే స్టేషను తనిఖీకి వచ్చినపుడు వారికి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఈ క్రింది విషయాలపై విజ్ఞాపన పత్రం సమర్పించారు.

1. రాజ్ కోట్ ఎక్స్ ప్రెస్ మరియు హుస్సేన్ సాగర్ ఎక్స్ ప్రెస్ లను లింగంపల్లి రైల్వే స్టేషనులో ఆపవలెను.
2. వికారాబాద్ – గుంటూరు మధ్య నడిచే పల్నాడు ఎక్స్ ప్రెస్ ను తెనాలి వరకు పొడిగించాలి.
3. లింగంపల్లి – వైజాగ్ మధ్య నడిచే జన్మభూమి ఎక్స్ ప్రెస్ ను దుగ్గిరాలలో ఆపాలి.
4. ఉదయం 10.00 నుండి సాయంకాలము 4.30 ని. వరకు రద్దు చేయబడిన ఎం ఎం టి ఎస్ రైళ్ళను మళ్ళీ పునరుద్ధరించాలి.
5. లింగంపల్లి రైల్వే స్టేషనులో నాల్గవ నెంబరు ప్లాట్ ఫార్మ్ మీద వాడీ వెళ్ళే వైపున లిఫ్ట్ ఏర్పాటు చేయాలి.
6. ప్లాట్ ఫార్మ్ నెంబరు ఒకటి నుండి రెండు, మూడు కలుపుతూ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఎస్కలేటర్ లేదా లిస్టుతో సికింద్రాబాదు వెళ్ళే వైపున ఏర్పాటు చేయాలి.
7. ప్లాట్ ఫార్మ్ నెంబరు ఒకటి బయట పార్కింగ్ సదుపాయం పెంచాలి.

పై విషయాలపై జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే అధికారులు కూడా పాల్గొన్నారు.

# ఒకే ' బిల్డర్ మూడు అక్రమ నిర్మాణాలు

## అనుమతులు లేని అంతస్తుల ' నిర్మాణానికి సహకరిస్తున్న సిబ్బంది ఎవరు ?

## శేరిలింగంపల్లిలో గల్లీ గల్లీ లో వెలుస్తున్న అక్రమ కట్టడాల వెనుక చేతులు మారుతున్న దందా ఎంత ?

శేరిలింగంపల్లి, నీలగిరి వార్త



శేరిలింగంపల్లి సర్కిల్ కొండాపూర్, శ్రీరాంనగర్ కాలనీ ఏరియాలలో అక్రమ బహుళ అం తస్తులు వెలుస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం ఏ మాత్రం పట్టించు కోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు ఒక బిల్డర్ మూడు అక్రమ బహుళ ప్రభు ప్రదా, రాఘవేంద్ర కాలనిలో నిర్మాణాలు చేపడుతుంటె టౌన్ ప్లానింగ్ అండ దండలు ఉన్నాయో తెలుస్తుంది. ఈ అక్రమ నిర్మాణాల వలన ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్న విషయం తెలియదా, లేక లంచాలకు అలవాటు పడ్డారా అని స్థానికుల ఆరోపణ జోనల్ కమీషనర్ పట్టించు కోవటం లేదు కనుక హైడ్రా కమీషనర్ కు తెలపాలని అంటున్నారు. ఈ సర్కిల్‌లో టి పి ఓ, ఎ సి పి లు మారుతున్న ఇదే తంతు నిజం చెప్పాలంటే శేరిలింగంపల్లి సర్కిల్‌లోనే అక్రమ నిర్మాణాలకు అగ్ర స్థానం కొన్నింటికి జీరో పర్మిషన్ తీసుకుని 5,6 అంతస్తులు నిర్మిస్తున్నారంటే వీటి వెనుక చైన్ మైన్ల పాత్ర కీలకం అడిగింది. ఇవ్వాలిసిందే లేదంటే తట్ట, పారా తీసుకుని బెదిరిస్తారు. ముఖ్యంగా ఈ అవినీతిలో వీరి పాత్ర మరీ ఎక్కువ వీరికి పై అధికారులు సహకరించడం పరిపాటి జోనల్ కమీషనర్ పట్టించుకోవటం లేదు కనుక హైడ్రా కమీషనర్ ను కలిస్తామని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# డబ్బుల కొరకు హత్య చేసిన నిందితులను పట్టుకున్న పోలీస్ అధికారులు

## శ్రీనివాస్ రెడ్డి, డిఎస్‌పి, వికారాబాద్ సబ్ డివిజన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మర్పల్లి పోలీస్ స్టేషన్‌కు విమలమ్మ రెడ్డి నుండి ఒక ఫిర్యాదు రాగా అట్టి ఫిర్యాదు వివరాలు నా పేరు రెడ్డి . విమలమ్మ భర్త వీరరెడ్డి, వయస్సు:38: సంవత్సరాలు, రెడ్డి గృహిణి ఇంటి నెంబర్ 1-11 , లడ్డారం గ్రామం పటాన్చెరువు మండలం సంగారెడ్డి జిల్లా తమరితో మనవి చేయునది ఏమనగా మా అమ్మానాన్నలు కమల్ రెడ్డి మరియు వినోద లు. మా అమ్మ నాన్నలకు మేము ఇద్దరూ ఆడపిల్లలం సంతానం .మొదట నేను ఆ తర్వాత మా చెల్లెలు జ్యోతి. మా ఇద్దరి వివాహాలు జరిగినాయి. మా మా చెల్లెల్ని కోటమరపల్లి. పల్లి గ్రామానికి చెందిన మల్ రెడ్డి ఇచ్చి వివాహం జరిపించినాము నన్ను లగ్డారంకు ఇచ్చినారు. మా చెల్లెలు తన భర్త పిల్లలను బ్రతుకు దరువు కోసం శంకర్పల్లి లో నివాసం ఉంటున్నారు. మా నాన్న కమాల్ రెడ్డి కరోనా సమయంలో ఆరోగ్యం బాలేక చనిపోయినాడు అప్పటినుంచి మా అమ్మ తోకల వినోద భర్త. కమల్ రెడ్డి,వయసు 60 సంవత్సరాలు, గృహిణి, నివాసం ఇంటి. నంబర్ 2-25, కోర్ట్ మర్పల్లి గ్రామం ఒక్కతే ఇంటిదగ్గర కోటిమరపల్లి, ఉంటున్నది. 24.02.2025 రోజు అనగా ఉదయం 0830 గంటలకు మా అమ్మ ఇంటి పక్కన ఉండే గున్నాల గున్నమ్మ నాకు ఫోన్ చేసి మా అమ్మ మా ఇంటి లో గల బావిలో చనిపోయి ఉన్నదని తెలిపినారు. వెంటనే నేను నా కుటుంబ సభ్యులను కోటిమరపల్లి వచ్చి మా అమ్మ ఇంటి దగ్గరికి వెళ్లి చూడగా మా అమ్మ బావిలో పడి చనిపోయి ఉన్నది. ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. ఏం జరిగిందని తెలుసుకునగా మా అమ్మ నిన్న అనగా తేదీ 23 .2. 2025 నాడు రాత్రి అందాగా 9 గంటలకు మా ఇంటి ముందు కొత్తగా వేసిన సిమెంట్ రోడ్డు నీళ్లు చల్లి తర్వాత తలుపులు పెట్టుకొని లోపల పడుకున్నాదని మా ఇంటి పక్కన ఉండే గున్నాల గున్నమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి చూసినారని తెలిపినారు. తరువాత ఈరోజు అనగా తేదీ 24 02 2025 నాడు ఉదయం మా మా అమ్మ ఉంటున్న ఇంటిలో నుంచి పొగలు రావడంతో మా ఇంటికి దగ్గరలో ఉండే సిరిగనగారి ప్రవీణ్ రెడ్డి తండ్రి ప్రభాకర్ మరియు మా గ్రామస్తులు ఆ పొగలు చూసి ఇంటి పక్కన ఉన్న వారి ఇంటి పైన నుండి మా ఇంటిలోనికి వెళ్లి చూడగా ఎదురింట్లో ఉన్న బీరువ మొత్తం కాలిపోయి ఉంది అని తర్వాత మా అమ్మ గురించి చుట్టూ ఇంట్లో వెతకగా బావి దగ్గర చెప్పులు కనిపించడంతో అనుమానం వచ్చి గ్రామస్తులు బావిలో చూడగా మా అమ్మ బావిలో పడి చనిపోయి ఉన్నది అని వెంటనే నాకు ఫోన్ చేసి తెలిపినారు. తరువాత మా అమ్మను గ్రామస్తుల సహాయంతో బావిలోంచి బయటకు తీసి చూడగా ఆమె ఒంటిపై మెడలో ఉండే బంగారు లాకెట్ కనిపించలేదు , మా ఇంటిలో వస్తువులన్నీ చిందర వందరగా పడి ఉన్నాయి కావున ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి సమయంలో మా అమ్మ ఇంట్లో ప్రవేశించి మా అమ్మ మెడలోని బంగారు లాకెట్ ని దొంగిలించి, మ అమ్మని బావిలో తోసి చంపి ఇంట్లో ఉన్న బీరువాలో మా అమ్మ ఎప్పుడు తన అవసరాల కోసం ఉంచుకునే 20 వేల రూపాయలు దొంగతనం చేసి అట్టి బీరువాకు నిప్పంటించి నారు. కావున మా అమ్మని చంపి మా అమ్మ మెడలో ఉన్న బంగారం , బీరువాలో ఉన్న డబ్బులు దొంగతనం చేసిన వ్యక్తులపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోగలరు అని మనవి అని పిర్యాదురాగ వెంటనే మర్పల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

ఇట్టి కేసును వెంటనే చేధించాలని ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు మొదలు పెట్టిగా ఆదేగ్రామానికి చెందిన ఏ-1) సున్నాల రాజు, ఏ 2 , షర్ఫుద్దీన్, ఏ 3, బేకరీ నరసింహులు వీరు ముగ్గురు పేకాట, మద్యానికి బానిసలు అయి సులబంగా డబ్బు సంపాదించాలని, అదే గ్రామం లో మృతురాలు తోకల వినోద భర్త, కమల్ రెడ్డి ఒంటరిగా ఉండటాన్ని గమనించి ఆమె దగ్గరకు వెళ్ళి దొంగతనం చేయాలని నిర్ణయించుకొని 23.02.2025 రోజున అర్ధ రాత్రి వరకు పేకాట ఆడి, మందు త్రాగి మృతురాలి ఇంటికి దగ్గరకు వచ్చి గోడ దూకి లోపలికి రాగానే మృతురాలు అలకడికి నిద్రలోంచి మేలుకొని బయటి లైట్ వేసి బయటకు వచ్చి నిందితులను చూడటం జరిగింది. నిందితులు ఎలాగైనా ఆమెని చంపి ఆమె దగ్గర ఉన్న బంగారం , డబ్బులు దొంగతనం చేయాలని నిర్ణయించుకొని ఆమె దగ్గర ఉన్న బంగారం లాకెట్ను తీసుకొని ఆమెని ఆమె ఇంటి ముందు ఉన్నటువంటి బావిలో పడేయడం జరిగింది. అనంతరం నిందితులు మృతురాలి ఇంట్లో కి వెళ్ళి ఉన్న బీరువాలో ఉన్న 21 వేల రూపాయలు దొంగతనం చేసి అట్టి బీరువాకు నిప్పంటించడం జరిగింది. ఇట్టి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగ ఇట్టి విషయాన్ని ఒప్పుకోవడం జరిగింది. నిందితుల నుండి బంగారం లాకెట్ . 21,000 రూపాయలను స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగింది.

పిర్యాదుదారుల వివరాలు
శ్రీ రెడ్డిగారి విమలమ్మ భర్త. వీరారెడ్డి, వయస్సు: 38 సంవత్సరాలు, కులం: రెడ్డి, ఇంటి భార్య, ఇంటి నంబర్ 1-11, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరువు మండలం లక్డారం గ్రామం,

నిందితుల వివరాలు



ఏ వన్ ముద్దాయి. సన్నాయిల రాజు తండ్రి సన్నాయిల రసయ్య వయసు 48 సంవత్సరాలు క్యాస్ట్ బిసి సన్నాయిల హౌస్ నంబర్ 2-1 కోటమ్మరపల్లి విలేజ్ మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా.

ఏ-2. నాయక వాడి షర్ఫుద్దీన్ సన్నాఫ్ గౌస్మియా వయస్సు 48 సంవత్సరాలు కులం ముస్లిం. ఇంటి నంబర్ రెండు డాష్ 44 కోటమరపల్లి విలేజ్ మర్పల్లి మండలం

ఏ 3 బ్యాగరి నర్సింలు సన్నాఫ్ రాములు 31 సంవత్సరాలు ఎస్సీ మాల వృత్తి ఆటో డ్రైవర్ ఇంటి నెంబర్ 2-50 కోటమరపల్లి విలేజ్ మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా

రికవరీ చేసిన వస్తువులు
1)బంగారం లాకెట్ సుమారు 5,000 విలువ కలిగి ఉంటుంది.
2) 21,000 రూపాయలు .

మొత్తం దొంగతనం చేసిన సొమ్ము విలువ సుమారు 26 వేల వరకు ఉంటుంది. ఇట్టి కేసును చేధించడం లో పని చేసిన మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య %డ%సిసిఎస్ టీమ్ ,మోమిన్ పేట్ ఎస్ఐ అరవింద్,పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ కానిస్టేబుల్ లు చంద్రకాంత్ రెడ్డి,శరీఫ్, శ్రీనివాస్,జావిద్ లను అభినంధించి రివార్డ్స్ ఇవ్వడం జరుగుతుంది.

:

నిందితుడు ఏ-1) సన్నాయిల రాజు తండ్రి సన్నాయిల రాసయ్య. 2014 సంవత్సరం లో రైయితో కొట్టి తన తల్లిని చంపినందుకు అతనిపైన క్రైమ్ నెంబర్ 113/2014, ఐపిసి 302 ఐపిసి సెక్షన్ క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. అప్పుడు అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగింది..

# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పర్వదిన పూజ వేడుకలు



గట్టుప్పల నీలగిరి వార్త ఫిబ్రవరి 26

గట్టుప్పల మండలం తెరటు పల్లి గ్రామంలో చారిత్రాత్మక ప్రాశస్త్యమైన శ్రీశ్రీశ్రీ శివకేశవ ఆలయంలో మహాశివరాత్రి పర్వదిన పూజ వేడుకలు భక్తిశ్రద్ధలతో మరియు ఆనందోత్సాహాలతో మధ్య ఘనంగా జరిగాయి. మాజీ సర్పంచ్ వీరమళ్ళ శ్రీశైలం గౌడ్ నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి సింధూర సేవ పూజా కార్యక్రమాలు జరిపారు. ప్రదక్షిణ పూజలు కన్నుల పండువగా సాగాయి. రాచకొండ రాజుల కాలంలో స్థాపించిన శ్రీ శివ కేశవ ఆలయంలో ని బ్రహ్మ సూత్ర శివలింగానికి అభిషేక పూజలు చేయటం కోటి రెట్ల పుణ్య ఫలాన్ని అందిస్తుందని బ్రాహ్మణోత్తములు పేర్కొన్నారు . విశేష పూజాఫలాన్ని అందించే స్వామివారి అభిషేక పూజల్లో వందలాదిమంది భక్తులు పోటీపడి శ్రద్ధాసక్తులతో పాల్గొనడం విశేషం. పురాణ ప్రాశస్తం కలిగిన ఆలయాల్లోని బ్రహ్మ సూత్ర అలంకృత శివలింగాలు ఉండటం గమనార్హం .మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక అభిషేక పూజల్లో పుర ప్రముఖులు పలువురు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు తేలుకుంట్ల లక్ష్మయ్య గుప్తా. వీరమల్ల యాదయ్య. వెంకటరమణారెడ్డి, వరకాల నర్సింహ..ఆరె బ్రహ్మయ్య, గిరి సత్తయ్య.. బండారు రాములు, ఇంద్రారెడ్డి, పేరువాల సాక్కయ్య , ఉపేందర్ , శ్రీనివాస్, పబ్బు మారయ్య, తదితరులు పూజా వేడుకల్లో పాల్గొన్నారు. వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములు పవన్ శర్మ నేతృత్వంలో పూజా వేడుకలు నిర్వహించారు పూజల అనంతరం సుమారు నాలుగు దశాబ్దాలుగా పోస్ట్ మెన్‌గా గ్రామంలో విశిష్టమైన సేవలు అందించిన శ్రీమాన్ శ్రీరామదాసు సత్యనారాయణ దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. నేటి యువతకు ఆయన సేవలు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు ప్రశంసించారు. పట్టు శాలువాతో సన్మానం చేశారు. రాత్రి దీపాలంకరణలతో ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు.

# శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

### మాజీ ప్రజా ప్రతినిధులు భూక్య గోపాల్ నాయక్ మాలోత్ మోతిలాల్ నాయక్

నీలగిరి వార్త పాలకీడు







బంజారాల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజు 286 జయంతి ఉత్సవాలు 28/02/ 2025న నియోజకవర్గం కేంద్రం హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నందున పాలకవీడు మండల గిరిజన ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని మండల మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్ కోరారు బుధవారం మండల కేంద్రంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ తులసి రామ్ నాయక్, వైస్ చైర్మన్ సైదులు నాయక్ లతో కలిసి వారు మాట్లాడుతూ పాలకీడు మండలంలో పార్టీలకు అతీతంగా గిరిజన మాజీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు లాయర్లు డాక్టర్లు గిరిజన మేధావులు కార్మికులు కర్షకులు విద్యార్థులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు బానోత్ సైదా నాయక్ కెలావత్ మధు నాయక్ ధరావత్ నవీన్ నాయక్, సందీప్ నాయక్ పాండు నాయక్, బానోతు భాస్కర్ వీ టి నాయక్, శ్రీను నాయక్, నాగేశ్వరావు నాయక్, నాగు నాయక్, రవీందర్ నాయక్ గోవింద్ నాయక్, నరి నాయక్, చరణ్ నాయక్, సందీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# పిల్లలమర్రి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం



నీలగిరి వార్త, సూర్యాపేట:-

శివరాత్రి పర్వదినాన పరమశివుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై వుండాలని, కాకతీయుల కాలంలనాటి పురాతన శివాలయాలను మహా శివరాత్రి పర్వదినం రోజున సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకోవడం సంతోషంగా వుందని, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు మహా శివరాత్రి సందర్భంగా పిల్లలమర్రి గ్రామంలోని పురాతన కాకతీయుల కాలం నాటి శ్రీ ఎరకేశ్వర ఆలయం, మహదేవ నామేశ్వర ఆలయం, చెన్న కేశవ స్వామి ఆలయం, ప్రసన్నాంజనేయస్వామివారి ఆలయాలను దర్శించి పూజలలో, అభిషేకం కార్యక్రమాలలో పటేల్ రమేష్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలను ఆ మహాదేవుడు చల్లగా చూడాలని అన్నారు. పరమేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పర్యాటక శాఖ ద్వారా పిల్లలమర్రి గ్రామంలో పర్యాటక అభివృద్ధి కోసం కోటిన్నర రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. గ్రామంలో స్థల సేకరణ చేసిన తరువాత టూరిజం అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అన్నారు. టూరిజం కార్పోరేషన్ ద్వారా ఇంకా రెండు కోట్ల రూపాయలు కేటాయించి పిల్లలమర్రి గ్రామాన్ని ఉత్తమ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి, కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని,జ్యోతి కరుణాకర్, గట్టు శ్రీనివాస్, రమేష్ నాయుడు, ఫారూక్, బైరబోయిన శ్రీనివాస్, సైదిరెడ్డి, ,వల్దాసు దేవేందర్, బొలిశెట్టి మధు, యాట ఉపేందర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం

### కళ్యాణంలో పాల్గొన్న దంపతులు

### భారీ ఎత్తున హాజరైన భక్తులు

### కన్నుల పండుగగా సాగిన శివపార్వతుల కళ్యాణం





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో బుధవారం అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు. ఉదయం దేవాలయంలో స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాదం వితరణ చేయగా రాత్రి శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. విశేషంగా హాజరైన భక్తులతో దేవాలయం ప్రాంగణమంతా శివనామస్మరణతో మారు మోగింది. భక్త బృందంతో భజనలు నిర్వహించగా ఆలయ ప్రధాన అర్చకులు చేపూరి పూర్ణ చారి సారథ్యంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించగా భక్తులంతా భక్తిశ్రద్ధలతో కళ్యాణాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు చేపూరి జగన్ మోహన్ చారి, అధ్యక్షులు చొల్లేటి భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస చారి, కోశాధికారి మహేశ్వరం వేణుగోపాల చారి, దేవాలయ గౌరవ సలహాదారుడు చేపూరి భీష్మాచారి, మాజీ గౌరవ అధ్యక్షులు ఇడికుడ రాఘవాచారి, మాజీ ఆలయ అధ్యక్షులు చొల్లేటి కుమార చారి, మనుమయ సంఘం అధ్యక్షుడు ఎన్ ఎన్ చారి, మాజీ ఆలయ కార్యదర్శి చిలుకూరి కేశవాచారి,భజన బృందం పెరికేటి శ్రీనివాస చారి, పెరికేటి వీరాచారి, ఉత్సవ కమిటీ దాసోజు సంతోష్ కుమార్ చారి బృందం, గౌరోజు బ్రహ్మచారి, నందోజు కృష్ణమాచారి , చేపూరి నరసింహ చారి, పెరికటి శ్రీనివాస చారి, సీనియర్ కార్యవర్గ సభ్యులు శ్రీరామదాసు భీష్మాచారి, సిరిగిద్దే లక్ష్మణ చారి, ఆలయ ప్రధానార్చకులు చేపూరి పూర్ణాచారి బృందంచే కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారాన్ని అందించారు.

# ఘనంగా రమావత్ భీమా నాయక్ 8వ వర్ధంతి



### నివాళులర్పించిన గిరిజన సంఘం నాయకులు కుటుంబ సభ్యులు

దేవరకొండ నీలగిరి వార్త

గిరిజన జాతి ఔన్నత్యాన్ని పెంచడంతోపాటు సమస్యల పరిష్కారానికి కీర్తిశేషులు రామావత్ భీమా నాయక్ చేసిన కృషి ఎనలేనిదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆయన ఎనిమిదవ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒంటరిగా ఆయన ప్రయాణం అనంతసాగరమని గిరిజన జాతిని ఐక్యత బలోపేతం కోసం అనునిత్యం పాటుపడిన మహనీయుడు భీమా నాయక్ అని తెలిపారు. బంజారా భవన్ ఏర్పాటులో ఆయన కీలక పాత్ర పోషించారని నేడు మన మధ్య లేకపోయినా ఆయన యొక్క సేవలు స్మృతులు గిరిజన సమాజం ఎన్నటికీ మర్చిపోలేదని ఆయన తెలిపారు . కుటుంబ సభ్యుల తోపాటు గిరిజన సంఘం ఉద్యోగ సంఘం మహిళా సంఘం యువజన సంఘం విద్యార్థి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రామావత్ నారాయణ నాయక్ ,రామావత్ రవి నాయక్, కూతురు మంగమ్మ ,అల్లుడు శంకర్ నాయక్, మనవడు రాము నాయక్,ఎంఎ సిరాజ్ ఖాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ దేవరకొండ పట్టణ గిరిజన సంఘం అధ్యక్షుడు మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్ బిక్కు నాయక్, ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, పాపా నాయక్, దేవరకొండ మండల అధ్యక్షుడు కోర్ర పాండు నాయక్. పంతులాల్ నాయక్, గోపాల్ నాయక్, ధరమ్ సింగ్ , పాండు నాయక్, చందర్ నాయక్, నాగేశ్వరరావు నాయక్ ,లోక్య నాయక్, లక్పతి నాయక్, కిన్నెర హరికృష్ణ ,సుభాష్ నాయక్, నాగేశ్వర్, సాయి, సుక్కు నాయక్ ,లక్ష్మణ్ నాయక్, హరి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లా దుర్గంలో పేరిణి కూచిపూడి ఒగ్గు కళాకారులచే ప్రదర్శన




### తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించిన నృత్యాలు

### ప్రాచీన పేరణీ కూచిపూడి ఒగ్గు కళలను ప్రోత్సహించాలి

### పార్కులో నిర్వహించిన నృత్యం కళా ప్రదర్శన

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ ప్రభుత్వం భాషా సంస్కృతిక శాఖ దేవరకొండ పురపాలక శాఖ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఖిల్లా దుర్గం లో పేరిణి, కూచిపూడి ,ఒగ్గు కళాకారులచే నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన నాట్య ప్రదర్శన అలరించింది. విశేషంగా హాజరైన పర్యటకులతో దుర్గంలో ఆద్యాంతం పర్యటకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వై . సుదర్శన్ మాట్లాడుతూ కాకతీయుల కాలంనాటి ప్రేరిణీ , కూచిపూడి, ఒగ్గు కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలను ద్వారా మరింత విస్తృత ప్రచారం నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సంస్కృతిక శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కళాకారునిలకు ప్రశంసా పత్రాలతో పాటు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ శక్రు నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్, మున్సిపల్ ఆఫీసర్స్ రాకేష్, నీల రవి , వార్డు ఆఫీసర్ చారిత్రక కారుడు యూనుస్ ఫర్హాన్, తదితరులు పాల్గొన్నారు.

# సింగారం గ్రామంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



### ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ప్రజా ప్రతినిధులు గోపాల్, మోతిలాల్

### ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహణ

నీలగిరి వార్త పాలకీడు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం మూసిఒడ్డు సింగారం గ్రామంలోని శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం శివరాత్రి వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి,సురమాంభ దేవిలను మాజీ ప్రజా ప్రతినిధులు గోపాల్ నాయక్, బుజ్జీ మోతిలాల్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయంలో స్వామి దర్శనానికి వచ్చిన సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కోటయ్య,ఆలయం కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ శివాలయంలో వైభవంగా స్వామివారికి పూజలు




నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

మండల పరిధిలోని బూరుగడ్డ శివాలయంలో బుధవారం మహాశివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు అనంతరం స్వామివారి శేష వస్త్రములు దేవాలయ చైర్మన్ చిమట చిన్న సైదులు యాదవ్ అందజేయడం జరిగింది. అనంతరం దేవాలయంలో చిమట సోమలింగం యాదవ్ ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించినారు ఈ కార్యక్రమంలో .రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ గారు, సింగిల్ విండో చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు . బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖ్.దేవాలయ కమిటీ చైర్మన్ ఎరగాని గురవయ్య గౌడ్ మరియు దొంగరి సత్యనారాయణ , ధర్మకర్తలు, వేముల నరసింహారావు ,గడ్డం అంజయ్య ,హనుమంతరావు, కృష్ణ ప్రసాద్, మరియు రాగం లింగయ్య .ఎరగాని నరసింహారావు, ఎరగని సైదులు, భక్తులు వందలాదిమంది అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించినారు.

# కీతవారిగూడెం శివాలయంలో స్వామి వారికి పూజలు

నీలగిరి వార్త గరిడేపల్లి :




శ్రీ పార్వతీ సమేత రామ లింగేశ్వర స్వామి దేవాలయం కీతవారిగూడెం లో బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ స్వామి వారికి మహన్యాస పూర్వకంగా ఐదు నదుల జలాలతో ఏకాదశ రుద్రాభిషేకం బిల్వార్చన సహస్ర నామార్చనం అమ్మవారి కుంకుమార్చన శ్రీ లక్ష్మీ గణపతి రుద్ర నవగ్రహ వాస్తు హెూమములు పూర్ణాహుతి స్వామి వారికి విశేషంగా నిర్వహించారు భక్తులు తెచ్చిన ద్రవ్యాలతో అభిషేకములు విశేష పుష్పాలంకరణ అనంతరం అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు రాత్రి స్వామివారి కల్యాణ మహెూత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పూజారులు అదిక సంఖ్యలో భక్తులు. తదితరులు పాల్గొన్నారు....

# దేవాలయం సందర్శించిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి



దేవరకొండ నీలగిరి వార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండమల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధ రెడ్డి దంపతులు కొండమల్లేపల్లి మండలంలోని చింతకుంట్ల గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించారు.

# శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి



దేవరకొండ నీలగిరి వార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఉదయం తెల్లవారుజామున పరమేశ్వరునికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం విశేషంగా హాజరైన భక్తులు జలాభిషేకాలతో పాటు పూజలు నిర్వహించినట్టు ఆలయ కమిటీ తెలిపింది . దంపతులచే అభిషేకాలతో పాటు శివ సహస్రనామ యజ్ఞం శ్రీమత్ భగవద్గీత పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. రాత్రి శివపార్వతుల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా కన్నుల విందుగా నిర్వహించారు. దేవాలయానికి సహకరించిన దాతలకు కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## మోతెగడ్డ వీరభద్రుడికి రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలు

### తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ దంపతులు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

బూర్గంపాడు మండలం మోతెగడ్డ వీరభద్రుడికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య కుమారుడు, ప్రవాస భారతీయులు తాళ్లూరి జయశేఖర్-నీలిమ దంపతులు రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలను అందజేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారికి కిరీటాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయం తరపున ధాతలను శాలువాలతో సత్కరించారు. అనంతరం తాళ్లూరి జయశేఖర్ మాట్లాడుతూ... శివరాత్రి సందర్భంగా వీరభద్రుడికి స్వర్ణ కిరీటాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. గతంలోనూ ఆలయ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేశామని వివరించారు. భవిష్యత్తులో పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, చిగురుమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిఓ దంపతుల చేత పాలాభిషేకాలు చేయించి ప్రత్యేక పూజలు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

బుధవారం నాడు శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దంపతులకు ఆలయ అర్చక స్వాములు పిఓ దంపతుల చేత పాలాభిషేకాలు చేయించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అర్చక స్వాములు స్వామి వారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం పూజారులు నీలకంఠ శర్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు మరియు ఆశీస్సులు తీసుకున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమంలో, అశ్వాపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరిగంటి బిక్షమయ్య ,అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు నీలాద్రీశ్వర స్వామి ఆలయ సందర్శన





ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 26

మహా శివరాత్రి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మితో కలిసి నీలాద్రీశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం భవన్నపాలెం సమీపాన కొలువైన స్వయంభు నీలాద్రీశ్వర స్వామి వారి ఆలయాన్ని బుధవారం వారు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మీ పుణ్య దంపతులు హోమంలో పాల్గొని, శివలింగాన్ని పూలమాలలు, పంచామృతాలతో అభిషేకించి,గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు వారిని కండువాలతో గౌరవించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఆశీర్వచనాలు పలికారు. ఎంపీ రవిచంద్రతో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుగ్గిదేవర వెంకట్ లాల్, యూత్ లీడర్స్ సుంకర చిరంజీవి,ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అమోఘం





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయంలో ఏవివి కళాశాల, వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్, కాకతీయ యూనివర్సిటీ బయోటెక్నాలజీ లకు చెందిన 60 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా క్యూలైన్లో మరియు మెడికల్ అసిస్టెన్సీ ముఖ్యంగా వాటర్ డిస్ట్రిబ్యూషన్ తదితర సేవా కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొని భక్తులను ఇటు అధికారులను మెప్పించారు .ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇన్చార్జ్ ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, కేయూ బయోటెక్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి రాధిక మరియు వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆజం సీనియర్ వాలంటీర్లు దేవి శ్రీ ప్రసాద్, సాత్విక్ హరిణి( ఏవివి) హర్షవర్ధన్, పూజ, సాత్విక్, రోహిత్ (వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ )విష్ణు ,రాకీ ,ప్రతాప్ అండ్ పూజ (కేయూ బయోటెక్నాలజీ) తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా పండ్ల పంపిణీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వరంగల్ స్టేషన్ రోడ్డులో ఉన్న ఆకారపు గుడిలో 1000 మంది శివ భక్తులకు అరటి పండ్లు, అంగూర, ఖర్జూర, చెర్రీస్, సంత్రాలు ఈ 5 రకాల పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంట రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, ఇంతేజర్గంజ్ సీ.ఐ యం.ఏ షకూర్, వరంగల్ ట్రాఫిక్ సీ.ఐ రామకృష్ణ, ఆకారపు గుడి అయ్యగారు లంక శివ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవి కుమార్, సిరిపోతుల రవికుమార్, కన్నె జశ్వంత్, కనుకుంట్ల రంజిత్, చెన్నూరు వంశీ, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎంపీ డా.కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో ప్రత్యేక పూజలు



హనుమకొండ నీలగిరి వార్త.

పవిత్ర మహాశివరాత్రి పర్వదినాన్నిపురస్కరించుకొని చారిత్రాత్మకమైన వేయి స్తంభాల ఆలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా రుద్రేశ్వరుడికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. మొదటగా ఆలయానికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజలు చేసిన తర్వాత అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, మహాదాశీర్వచనం అందజేశారు. అనంతరం సిద్దేశ్వరాలయాన్ని సందర్శించి పూజలు చేశారు. పరమ శివుడు రాష్ట్ర ప్రజలను సంతోషంగా చూడాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంపీ డా. కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ... తెలుగు రాష్ట్ర ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. శివరాత్రి ఉపవాస పూజలను భక్తి ప్రపత్తులతో నిర్వహిస్తున్న భక్తులకు ఆ దేవదేవుని ఆశీర్వాదం ఎల్లవేళలా వుండాలని కోరుకున్నారు. చరిత్రాత్మకంగా ఎంతో ప్రసిద్ధి చెందిన వేయి స్తంభాల గుడి అభివృద్ధి కృషి చేస్తాను ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి కల్యాణ మహెూత్సవంలో పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని వీరన్న గుట్ట శ్రీ వీరభద్ర స్వామి వారిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారి కల్యాణ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన మహా శివరాత్రి రోజున శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణ వేడుకలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అర్ధనారీశ్వరుడైన బోలాశంకరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. వీరన్న గుట్ట వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు అందరూ ముందుకు వస్తే తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని భక్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు కూసుమంచిలో పూజలు





ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో ఫిబ్రవరి 26

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మి పుణ్య దంపతులు ఖమ్మం జిల్లా కూసుమంచి గణపేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మి దంపతులు కొబ్బరికాయలు కొట్టి శివ పార్వతులకు భక్తి ప్రపత్తులు,గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు వారికి జ్ఞాపికలు అందజేసి,కండువాలతో గౌరవించారు, తీర్థ ప్రసాదాలిచ్చి, ఆశీర్వచనాలు పలికారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట యూత్ లీడర్స్ సుంకర చిరంజీవి, ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్ తదితరులు ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 26

మహా శివరాత్రి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మితో కలిసి ఖమ్మం కాల్వొడ్డున ఉన్న గుంటు మల్లేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మి పుణ్య దంపతులు బుధవారం తెల్లవారుజామున మల్లేశ్వర స్వామిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకం చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు,ఆలయ కమిటీ ప్రముఖులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి,వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు.వారితో పాటు యూత్ లీడర్స్ సుంకర చిరంజీవి,ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్ తదితరులు మల్లేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు పర్యవేక్షణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కొండా దంపతులు ఆదేశం మేరకు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ మాజీ ఎమ్మెల్సీ శ్రీ కొండా మురళీధర్ రావు నాయకత్వంలో మహాశివరాత్రి సందర్భంగా వరంగల్ స్టేషన్ రోడ్ లోని కాశీ విశ్వేశ్వర స్వామిఆలయంలో ట్రస్టు చైర్మన్ నూతన డైరెక్టర్లు మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ మాజీ కార్పోరేటర్ జారతి రమేష్ డివిజన్ కాంగ్రెస్ అధ్య క్షులు కురిమిళ్ళ సంపత్ జారతి వెంకట్ ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ ఆకారపు హరీష్ కుమార్ డైరెక్టర్స్ గుల్లపల్లి హరికృష్ణ మిట్టపల్లి సంజయ్ కొండమీది సదానందం పొలుస శివకుమార్ గుండ్ల శశికాంత్ మాదారపు వనజ పోలేపాక సన్నీ దర్శనం చేసుకుని అభిషేకాలు చేసుకు న్నారు తదితరులు పాల్గొన్నారు మహాశివరాత్రి సం దర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభిషేకాలు నిత్యార్చనలు చేసుకుంటున్నారు.

## శివుడికి అభిషేకాది కార్యక్రమాలు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

నీలగిరి వార్త:



వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల కు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ నాగరాజు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 64వ డివిజన్ పరిధిలోని మడి కొండ స్వయంభు శ్రీ మెట్టుగుట్ట రామ లింగేశ్వర స్వామి వారి దేవాలయం నందు మహా శివరాత్రి పర్వదినం శివాల యంలో శివుడికి ప్రత్యేక అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించిన స్వామి వారి ఆశీస్సులు పొందిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తొలుత ఆలయ చైర్మన్ డైరెక్టర్లు ఎమ్మెల్యేకి స్వామివారి శేష వస్త్రం కప్పి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ పైడిపాల రఘు చందర్, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.